# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 322 | బుధవారం 17 జూలై 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


- తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకం
- విద్యా వ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్బోధ
- ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత కలెక్టర్లదే
- కలెక్టర్లు ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటి వారు
- ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం
- ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కలెక్టర్లు తెలంగాణను తమ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి
- పథకాలు కొన్ని జిల్లాల్లో కింది స్థాయి వరకు వెళ్లడం లేదనీ.. రైతు భరోసా అభిప్రాయ సేకరణ కోసం జిల్లాలకు వెళ్లినప్పుడు ఈ విషయం అర్థమైంది
- విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లదే

# కలెక్టర్లదే కీలక బాధ్యత



## పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ

### రుణమాఫికి రేషన్ కార్డ్ నిబంధనపై సీఎం రేవంత్ క్లారిటీ

### రేషన్ కార్డ్ నిబంధన కాదు.. రైతు కుటుంబాన్ని గుర్తించేందుకే పెట్టాం

హైదరాబాద్

రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టామని తెలిపారు. పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్యమని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్లకు - మిగతా3లో

# అటవీ సంపద పెంచడంపై దృష్టి



- గిరిపుత్రులకు ఆదాయాన్ని సృష్టించాలి
- అటవీ సంపదపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..
- పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత గిరిజనులకు అప్పగించేలా ప్రణాళికలు
- అది గిరిజనులకు ఆదాయ వనరుగా మారడంతోపాటు కోతుల బెడద తగ్గే అవకాశం
- ఏరియల్ సర్వే నిర్వహించి ఓపెన్ ఏరియా అటవీ భూములను గుర్తించాలని
- అటవీ భూముల పరిరక్షణ, నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష

హైదరాబాద్:

డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి ఓపెన్ ఏరియా అటవీ భూములను గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడి ఆదేశించారు. భూసార పరీక్షల ఆధారంగా ఆ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు నాటి సంరక్షించాలని చెప్పారు. అటవీ భూముల పరిరక్షణ, నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అటవీ సంపద పెంచడంపై దృష్టి సారించాలని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ హయాంలో అమలు చేసిన చెట్టు పట్టా విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత గిరిజనులకు అప్పగించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. అది గిరిజనులకు ఆదాయ వనరుగా మారడంతోపాటు కోతుల బెడద తగ్గే అవకాశం ఉందని అధికారులకు చెప్పారు. వాటిపై పూర్తి పర్యవేక్షణ బాధ్యత అటవీశాఖకు ఉండేలా చూసుకోవాలన్నారు. కాలువలు, చెరువు గట్ల వెంట తాటి, ఈత మొక్కలు నాటాలని ఆదేశించారు. - మిగతా3లో

# మోదీ, రేవంత్ ఇద్దరూ ఒకటే

- రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి ఇదే ఉదాహరణ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపాటు
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు వారికి వారే ఆత్మహత్య చేసుకున్నారని వ్యాఖ్య
- పార్టీ మారండి.. లేదంటే ప్రాణగండం ఉందని ఎమ్మెల్యేలకు డీఎస్పీలు బెదిరింపులు



హైదరాబాద్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. ఈ పార్టీ ఫిరాయింపులకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీని వాషింగ్ మెషీన్ పార్టీగా కాంగ్రెస్ అభివర్ణించిందని... - మిగతా3లో

# రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాలి



- తెలంగాణ పోలీసులకు డీజీపీ జితేందర్ కీలక ఆదేశాలు..!
- ఆయా జిల్లాలు, కమిషనరేట్‌లకు పంపిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలి
- పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీ చేయాలి

హైదరాబాద్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందించిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ జితేందర్ పోలీసులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో మంగళవారం కార్యాలయంలో డీజీపీ సమావేశమయ్యారు. ఆయా జిల్లాలు, కమిషనరేట్‌లకు పంపిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంతో - మిగతా3లో




## హెచ్ఐవీ నిర్మూలనకు సూది మందు

- పరీక్షలు విజయవంతం..!
- దక్షిణాఫ్రికా, ఉగాండాలలో నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ సత్ఫలితాలు
- లెనకపవిర్ ఇంజెక్షన్‌ను ఆరు నెలలకు ఒకసారి చొప్పున, ఏడాదికి రెండుసార్లు
- ఈ ఇంజెక్షన్‌ను అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం

# ఏటీసీలుగా ఐటీఐలు

- ప్రభుత్వ ఐటీఐలకు మహర్దశ
- రాష్ట్రంలోని మొత్తం 65 ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని మొదట భావించిన ప్రభుత్వం
- తొలి దశలో 25 అందుబాటులోకి తేవాలని నిర్ణయం
- వచ్చే ఏడాదికి మరో 25 కళాశాలల్లో ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయం
- తొలి దశలో హైదరాబాద్‌లో అత్యధికంగా ఐదు ఏటీసీలు అందుబాటులోకి




హైదరాబాద్

తెలంగాణలోని ప్రభుత్వ ఐటీఐలకు మహర్దశ పట్టనుంది. కాలానుగుణంగా ప్రస్తుత ఉద్యోగావసరాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక నైపుణ్య కేంద్రాలుగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ - తీర్చిదిద్దాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాల ఆధునికీకరణ ప్రాజెక్టును రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా ఐటీఐలలో కొత్త ట్రేడ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని మొత్తం 65 ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం మొదట భావించింది. అయితే.. తొలి దశలో 25 అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. జిల్లాల్లోని కొన్ని కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, స్థలాభావం సమస్యలు ఉండటం, మరికొన్ని అద్దె భవనాల్లో ఉండటం తదితర పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాదికి 25 ఐటీఐలను ఏటీసీలుగా మార్చాలని, వచ్చే ఏడాదికి మరో 25 కళాశాలల్లో ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయించింది. తొలి దశలో హైదరాబాద్‌లో అత్యధికంగా ఐదు ఏటీసీలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో ఏటా లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించాలనే - మిగతా3లో

# అమెరికా ఎన్నికల్లో తెలుగు అడుగులు

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అంచనాలన్నీ నిజమైతే ఓ తెలుగింటి అమ్మాయి.. ఆ దేశ రెండో మహిళగా నిలుస్తారు. రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపికైన జె.డి.వాన్స్ భార్య, ఉషా చిలుకూరి వాన్స్ తెలుగు మూలాలున్న మహిళ. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, వాన్స్ పేరు ప్రకటించగానే.. ఆయన భార్య ఉష గురించి కూడా ఎక్కువగా చర్చిస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇప్పుడు కొత్తగా వినిపిస్తున్న పేరు ఉషా చిలుకూరి వాన్స్. పేరు చూస్తే తెలుగు మూలాలున్నమహిళగా అర్థమవుతోంది. అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న డోనాల్డ్ ట్రంప్ తన డిప్యూటీగా 39 ఏళ్ల జేడీ వాన్స్ పేరును సోమవారం అనౌన్స్ చేశారు. రిపబ్లికన్ పార్టీ తరుపున డోనాల్డ్ ట్రంప్ అధికారిక అభ్యర్థిగా పోటీ పడుతున్నారు. మిల్వాకీలో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో ఆయన వాన్స్ పేరును స్వయంగా అనౌన్స్ చేశారు. తనపై హత్యాయత్నం తర్వాత ట్రంప్ పాల్గొన్న మొదటి కార్యక్రమం ఇదే. వాన్స్ పేరును అనౌన్స్ చేసినప్పుడు ఉషా అక్కడే ఉన్నారు. డోనాల్డ్ ట్రంప్ జె.డి.వాన్స్ పేరు ప్రకటించిన తర్వాత ఆడిటోరియం అంతా మార్మోగిపోయింది. ఓహియోకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాన్స్ పెద్దగా రాజకీయ అనుభవం ఉన్నవారు కాదు. తొలిసారి ఆయన సెనేటర్ అయ్యారు. పైగా ట్రంప్ ఆంతరంగిక బృందంలోని వాడు కూడా కాదు. కానీ వయసులో పెద్ద అయిన ట్రంప్ తన టీమ్‌కు యంగ్ లుక్ ఇవ్వడం కోసం 39 ఏళ్ల వాన్‌ను ఎంపిక చేశారు. అయితే వాన్ పేరు బయటకు వచ్చాక ఆయనతో పాటే ఆయన భార్య ఉషా చిలుకూరి వాన్స్ పేరు కూడా ఎక్కువ చర్చలోకి వచ్చింది. ప్రఖ్యాత పత్రికతో పాటు అన్ని చానెల్స్ వంటివన్నీ ఆమె గురించి చర్చించడం మొదలుపెట్టాయి. జెడి వాన్ రాజకీయ గమనానికి ఆమే ముఖ్య కారణం. అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి ఇప్పుడు తెలుగింటి అల్లుడు. రిపబ్లికన్ పార్టీకి ఉన్న గెలుపు అవకాశాల దృష్ట్యా ఆయనే ఉపాధ్యక్షుడు అయ్యే అవకాశం ఉంది. అలా అయితే సెకండ్ లేడీగా నిలుస్తారు. ఇప్పుడు అమెరికాలోనే కాదు.. మన ఆంధ్రా, తెలంగాణలో కూడా ఇదే ఎక్కువగా నడుస్తోంది. అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి ప్రకటన తర్వాత ఆమె గురించి తెలుసుకునేందుకు గూగుల్‌ను, తెగ వెతికేస్తున్నారు. ఉషా చిలుకూరి తెలుగు మూలాలున్న అమెరికన్. ఆమె తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి కాలిఫోర్నియా వెళ్లి వెళ్లి స్థిరపడ్డారు. ఆ రాష్ట్రంలోని శాన్‌డియాగోలోనే ఉష పుట్టి పెరిగారు. ప్రఖ్యాత యేలా యూనివర్సిటీ 2010-13 వరకూ చదివి న్యాయ శాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. అక్కడే ఆమెకు



జెడి వాన్స్ పరిచయం. 2014లో వారిద్దరి వివాహం జరిగింది.

2015లో ఉష... లా ఫర్మ్‌లో అసోసియేట్‌గా ఉద్యోగం ప్రారంభించారు. ఆ తర్వాత 2018లో కేంబ్రిడ్జ్ నుంచిఎంఫిల్ చేసిన ఆమె సుప్రీంకోర్టులో లా క్లర్క్‌గా పనిచేశారు. అత్యున్నత న్యాయస్థానంలో ఇది ముఖ్యమైన పొజిషన్. ఉన్నత విద్య, టెక్నాలజీ, స్థానిక ప్రభుత్వాలకు సంబంధించిన వ్యాజ్యాల్లో ఆమెకి మంచి పేరు ఉంది. సుప్రీంకోర్టులో పనిచేసిన తర్వాత మళ్లీ బయటకు వచ్చి పాత కంపెనీలోనే ఉద్యోగం చేస్తూ వచ్చిన ఆమె... తన భర్త పేరు అనౌన్స్ చేసిన తర్వాత రాజీనామా చేశారు. భర్తతో వైవాహిక బంధం పంచుకోవడం మాత్రమే కాదు.. ఆయన్ను రాజకీయాల వైపు నడిపించడంలోనూ ఉషదే ముఖ్య పాత్ర. యేల్స్‌లో ఉన్నప్పటి నుంచే అనేక సామాజిక అంశాలపై వీళ్లిద్దరూ పరిశోధనలు చేసేవారు. అతన్ని రాజకీయాల వైపు ఓ విధంగా ఆమెనే ప్రోత్సహించారు. ఈ విషయాన్ని జెడీ వాన్స్ పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. తనని ఎప్పుడూ అంటూ అందరికీ పరిచయం చేస్తుంటారు. అంటే తనని నడిపించిన స్ఫూర్తి ఆమె అని ఆయన పలు సందర్భాల్లో చెప్పారు. తన జీవిత అనుభవాలతో ఆయన అనే బుక్ కూడా రాశారు. ఇది ఆ తర్వాత మూవీగా కూడా వచ్చింది. 2016లో వాన్స్ మొదటి సారి సెనేటర్‌గా పోటీ చేసినప్పుడు ఆమె తన భర్త వెంట పొలిటికల్ ర్యాలీల్లో తిరిగారు. అతని రాజకీయ నిర్ణయాలన్నింటికీ మద్దతుగా నిలిచారు. ఉష హిందూ, వాన్స్ కాథలిక్ క్రిష్టియన్. వీరిద్దరి వివాహం హిందూ సాంప్రదాయ పద్ధతిలో జరిగిందని సమాచారం. ఉష కుటుంబం గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియడం లేదు. ఆమె తెలుగు మూలాలున్న వ్యక్తి అని తెలుస్తున్నా పూర్తి వివరాలు ఎక్కడ అని తెలుసుకునేందుకు ఏబీపీ దేశం ప్రయత్నించింది. అమెరికాలోని ఎన్ఆర్ఐలు కూడా ఇప్పుడే ఆమె గురించి సమాచారం సేకరిస్తున్నారు. "యు.ఎస్‌లో రెండు పూల్స్ ఉంటాయి. కొత్తగా అక్కడికి వెళ్లిన యువకులు.. 30-40 ఏళ్ల క్రితం అక్కడకి వెళ్లిన ముందు తరాల వారు. కానీ ఉష కుటుంబం చాలా కాలం క్రితమే కాలిఫోర్నియా వెళ్లిపోయింది. ఆమె సుప్రీంకోర్టులో బెంచ్ క్లర్క్‌గా చేశారు అంటేనే ఆమె స్థాయి ఏంటో అర్థం అవుతోంది. లీగల్ డిపార్ట్‌మెంట్‌లో దేశం మొత్తం మీదు ఉన్న 5-6 పెద్ద పొజిషన్లలో అదొక్కటి. కాబట్టి ఆమె లీగ్ పూర్తిగా వేరు. మన తెలుగు వాళ్లు కూడా ఇప్పుడే తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలు రావొచ్చు" అని ఏపీ నాన్ రెసిడెంట్ ఫోరమ్ ఒఖఔఖీ పూర్వ అధ్యక్షుడు రవి వేమూరి తెలిపారు. అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ వయసులో సగం ఉన్న జేడీ వాన్స్ ఇప్పుడు రిపబ్లికన్ పార్టీకి యువతరం ప్రతినిధి. అతను అమెరికాలోని దిగువ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన శ్వేతజాతి యువకుడు. సొంతంగా తన కష్టంతో ఎదిగినవాడు. ఉష.. ఆయన ప్రతి అడుగులోనూ వెన్నంటి నిలిచిన అదృశ్య శక్తి. అందుకే అమెరికన్ పత్రికలు ఇప్పుడు ఆమె గురించి కూడా ఎక్కువగా చర్చిస్తున్నాయి.

## ఉగ్రదాడులకు పాల్పడేవారికి దీటుగా బదులిస్తాం




జమ్ము కశ్మీర్‌లోని దోడాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు జవాన్లు మరణించిన ఘటనపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పందించారు. ఉగ్ర దాడులకు పాల్పడే వారిపై గతంలో కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని, ఇప్పుడు కూడా ఉగ్ర మూకను అలాగే అణిచివేస్తామని అన్నారు. జమ్ము కశ్మీర్‌లో కొందరు శాంతిని భగ్నం చేయాలనుకుంటు న్నారని చెప్పారు. కానీ అలాంటి ఘటనలకు మన భద్రతా దళాలు దీటుగా బదులిస్తాయని ఆయన హెచ్చరించారు. కాగా, దోడా జిల్లాలోని దెసా అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భారత సైన్యం, స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రరిస్టులు, భద్రతాసిబ్బందికి మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని దవాఖానకు తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరో ముగ్గురు జవాన్లు మరణించారని అధికారులు తెలిపారు.రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని, భారీ కాల్పులు జరిగాయని ఇండియన్ ఆర్మీ ఎక్స్ వేదికగా ప్రకటించింది. 20 నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని పేర్కొంది. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్రసంస్థ జైషే మహమ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది.

## కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై చార్జిషీటు



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై ఢిల్లీ పోలీసులు మంగళవారంనాడు తీస్ హజారీ కోర్టులో ఛార్జిషీటు నమోదు చేశారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు బిభవ్ కుమార్‌ను ఈనెల 30న భౌతికంగా తమ ముందు హాజరు పరచాలని ఆదేశించింది. జూలై 30వ తేదీ వరకూ ఆయన జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. బిభవ్‌కుమార్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈరోజు కోర్టు ముందు హాజరుపరిచారు. ఢిల్లీ పోలీసులు 1,000 పేజీల ఛార్జిషీటును నమోదు చేసినట్టు తెలుస్తోంది. సీఎం నివాసం నుంచి డీవీఆర్, బిభవ్‌కు చెందిన రెంబు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. మే 13న కేజ్రీవాల్‌ను కలుసుకునేందుకు ఆయన నివాసానికి వెళ్లినప్పుడు బిభవ్ తనపై దాడి చేసినట్టు స్వాతి మలివాల్ ఇటీవల కేసు పెట్టారు. దీంతో మే 19న ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన దాఖలు చేసుకున్న బెయిలును ఢిల్లీ హైకోర్టు జూలై 12న తోసిపుచ్చింది. దీంతో బిభవ్ జ్యుడిషియల్ రిమాండ్‌లో కొనసాగుతున్నారు.

## హెచ్ఐవీ నిర్మూలనకు సూది మందు




హెచ్ఐవీ ఇన్ఫెక్షన్ నుంచి మనుషులను కాపాడేందుకు తయారు చేసిన సూది మందు పరీక్షలు విజయవంతమయ్యాయి. దక్షిణాఫ్రికా, ఉగాండాలలో నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ సత్ఫలితాలను చూపించాయి. లెనకపవిర్ ఇంజెక్షన్‌ను ఆరు నెలలకు ఒకసారి చొప్పున, ఏడాదికి రెండుసార్లు ఇవ్వడంవల్ల యువతులను హెచ్ఐవీ నుంచి కాపాడవచ్చని ఈ పరీక్షల్లో స్పష్టమైంది. రోజువారీ మాత్రల రూపంలో ఉన్న ఇతర హెచ్ఐవీ ఔషధాల కన్నా లెనకపవిర్ ఇంజెక్షన్ మెరుగైనదా.. కాదా..? అనే అంశాన్ని ఈ పరీక్షల్లో విశ్లేషించారు. ఈ మూడు ఔషధాలు ప్రీ-ఎక్స్‌పోజర్ ప్రొఫిలాక్సిస్ (పీఆర్ఈపీ) డ్రగ్స్ అని పరిశోధకులు తెలిపారు. ఈ ఇంజెక్షన్‌ను అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు గిలీడ్ సైన్సెస్ ఓ ప్రకటనలో తెలిపింది.

## మళ్లీ ఢిల్లీకి రైతుల ర్యాలీ..



**ఛండీగఢ్:** హర్యానా, పంజాబ్‌లను వేరుచేస్తూ శంభు సరిహద్దులో ఏర్పాటు చేసిన దిగ్బంధాలను హర్యానా ప్రభుత్వం తొలగించడంతో మరోసారి రైతులు ఢిల్లీకి ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. జంతర్‌మంతర్‌లో కానీ, రామ్‌లీలా మైదానంలో కానీ శాంతియుత నిరసనలకు దిగుతామని భారతీయ కిసాన్ యూనియన్ అధ్యక్షుడు జగ్జీత్ సింగ్ దలేవాల్ మంగళవారం తెలిపారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వడంతో సహా పలు డిమాండ్లపై రైతులు గత కొన్నాళ్లుగా నిరసలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఫిబ్రవరిలో చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో అప్పటి నుంచి హర్యానా సరిహద్దుల్లోనే రైతులు బస చేస్తున్నారు. ఘర్షణల క్రమంలో శింబు సరిహద్దు వద్ద అధికారులు రోడ్లు మూసివేసి రాకపోకలను నిలిపి వేశారు. ఈ నేపథ్యంలో సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించాలని పంజాబ్ హర్యానా హైకోర్టు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొంది. అయితే, శాంతిభద్ర తల పరిస్థితిని ఉటంకిస్తూ కోర్టు ఆదేశాలపై హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

### మళ్లీ ఆపితే ప్రభుత్వానిదే బాధ్యత..

కాగా, ఈసారి తమను అడ్డుకున్నా, రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేసిన హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని జగ్జీత్ సింగ్ దలేవాల్ తెలిపారు. రైతు నిరసనలపై గత మార్చిలో అరెస్టు చేసిన నవదీప్‌సింగ్‌కు సంఘీబావంగా బుధవారం నాడు శాంతియుత నిరసన తెలుపుతామని చెప్పారు. ఫిబ్రవరిలో రైతులు, భద్రతా బలగాలకు మధ్య తలెత్తిన ఘర్షణల్లో బటిండాకు చెందిన 21 ఏళ్ల యువరైతు సుభ్‌కరణ్ సింగ్ పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి వద్ద ప్రాణాలు కోల్పోయాడు.

## బడ్జెట్ సన్నాహాలు...





ఎన్డీయే 3.0 ప్రభుత్వం వచ్చాక తొలిసారి పూర్తి స్థాయి పార్లమెంటు సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు నిర్వహించనున్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్-2024 సన్నాహాలు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, సంప్రదాయం ప్రకారం పార్లమెంటులో నిర్మలా సీతారామన్ హల్వా తయారుచేశారు. ఆర్థిక శాఖ అధికారులకు, పార్లమెంటు సిబ్బందికి ఆమె స్వయంగా హల్వాను వడ్డించారు. ఈ కార్యక్రమం పార్లమెంటు నార్త్ బ్లాక్ లో నిర్వహించారు.

## బ్యాంక్ సర్వర్ హ్యాక్ చేసి రూ. 16.71 కోట్లు కొట్టేశారు



సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతూ ఆన్‌లైన్ వేదికగా చెలరేగుతూ అమాయకులను అడ్డంగా దోచేస్తుండగా తాజాగా భారీ స్కామ్‌కు స్కెచ్ వేశారు. నోయిడా సెక్టార్ 62లో నైనిటాల్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ సర్వర్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు రూ. 16.71 కోట్లు కొట్టేశారు. బ్యాంక్ బ్యాలెన్స్ షీట్‌ను తనిఖీ చేసే క్రమంలో బ్యాంక్ ఐటీ మేనేజర్ సుమిత్ శ్రీవాస్తవ ఈ దోపిడీని ఇటీవల గుర్తించారు. ఆపై దర్యాప్తులో బ్యాంక్ సర్వర్ హ్యాక్ అయిందని వెల్లడైంది. జూన్ 17 నుంచి జూన్ 21 మధ్య ఈ డబ్బును 84 వేర్వేరు ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ అయినట్టుగా గుర్తించారు. దోపిడీని గుర్తించిన వెంటనే శ్రీవాస్తవ నోయిడా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో జులై 10న ఫిర్యాదు చేశారు. ఈ దోపిడీపై తదుపరి దర్యాప్తు విషయంలో బ్యాంక్ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సాయాన్ని కూడా కోరింది. ఎన్సీఆర్‌బీ పోర్టల్‌లో ఇప్పటికే ఫిర్యాదు నమోదవగా, ఎఫ్ఐఆర్ మాత్రం జులై 10న నమోదైందని ఎస్‌హెచ్‌ఓ ఉమేష్ చంద్ర నైతాని వెల్లడించారు. సైబర్ నేరగాళ్లు బ్యాంక్ మేనేజర్ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను దొంగిలించి చోరీ చేసిన నిధులను 89 వేర్వేరు బ్యాంక్ ఖాతాలకు బదలాయించారని సైబర్ నోయిడా ఏసీపీ వివేక్ రంజన్ రాయ్ వివరించారు.

## హరియాణలో కొలువుతీరనున్న కాంగ్రెస్ సర్కార్




రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ నేత, హరియాణ మాజీ సీఎం భూపీందర్ సింగ్ హుడా స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ సర్కార్ ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. గత పదేండ్లుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని దుయ్యబట్టారు. నైనీ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని, రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని భూపీందర్ సింగ్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా తాము త్వరలో ఎన్నికల మేనిఫెస్టోకు రూపకల్పన చేస్తామని చెప్పారు. రానున్న హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జేజేఎం సర్కార్‌కు ప్రజలు చరమగీతం పాడి, కాంగ్రెస్ సర్కార్‌ను కొలువుతీర్చుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, విపక్షాలను ఉద్దేశించి కేంద్ర మంత్రి, హరియాణ మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్షం 99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థిలా సంబరపడుతున్నదని, కానీ వారికి 543కు 99 వచ్చాయని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అయితే కాంగ్రెస్ ఒక విషయానికి సంతోషపడాలని అనడంతో తాను ఏకీభవిస్తానని చెప్పారు. 2014లో వారికి కేవలం 44 సీట్లు దక్కగా, 2019లో 52 స్థానాలు వచ్చాయని, ఈసారి వారికి కనీసం ప్రతిపక్ష హోదా దక్కిందని వ్యాఖ్యానించారు.

## ఈనెల 21న అఖిలపక్ష సమావేశం.. హాజరుకావడం లేదన్న తృణమూల్ కాంగ్రెస్



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22న ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఆగస్టు 12 వరకు జరిగే ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఆల్ పార్టీ మీటింగ్‌కు ఆహ్వానించింది. జూలై 21న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను బడ్జెట్ సెషన్, సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్ హాజరు కావడం లేదు. జులై 21న రాష్ట్ర అమరవీరుల దినోత్సవం నేపథ్యంలో ఈ సమావేశానికి హాజరుకావడం లేదని టీఎంసీ వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు ప్రభుత్వం అప్పట్లో తెలిపింది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశ పెట్టనున్నారు. ఇక ఈ సమావేశాలు జూలై 22న ప్రారంభమై ఆగస్టు 12న ముగుస్తాయి. జూలై 23న బడ్జెట్‌ను సమర్పించనున్నారు.

### నిర్మలమ్మ సరికొత్త రికార్డు..

ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ సరికొత్త రికార్డ్ నెలకొల్పనున్నారు. వరుసగా రెండోసారి ఆర్థిక మంత్రిగా ఎన్నికైన ఆమె.. 2024-25 బడ్జెట్‌ను సమర్పించనున్నారు. అయితే, వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌లను సమర్పించిన మాజీ ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్‌ని అధిగమించనున్నారు. మొరార్జీ దేశాయ్ వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసారి కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడితే.. వరుసగా ఏడు కేంద్ర బడ్జెట్‌లను సమర్పించిన ఆర్థిక మంత్రిగా ఆమె సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయనున్నారు.

కాగా, మోదీ తొలి విడుత మంత్రి వర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోదీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్ర మంత్రి వర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థికశాఖను అప్పగించారు నరేంద్రమోదీ. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడుత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.

# కలెక్టర్లదే కీలక బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సదస్సును ప్రారంభించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**సమర్థులైన యువ కలెక్టర్లను నియమించాం..**

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లా కలెక్టర్లతో ఇది రెండో సమావేశమని, ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని సీఎం గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి వారధులు.. సారధులు మీరేనని అన్నారు. ఇటీవలే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమర్థులైన యువ కలెక్టర్లను నియమించామని, రాజకీయ ఒత్తిళ్లు, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామని తెలిపారు.

**కలెక్టర్లదే కీలక బాధ్యత..**

ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని సీఎం అన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను చివరి లబ్ధిదారుల వరకు చేరవేసే కీలక బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కలెక్టర్లు ఏ జిల్లాలో పని చేసినా.. అక్కడి జిల్లా ప్రజల మదిలో చెరగని ముద్ర వేయాలని, తాము పని చేసే ప్రాంత ప్రజలందరి అభిమానాన్ని అందుకునేలా పని చేయాలని సీఎం అన్నారు. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం టీచర్లకు ప్రమోషన్లతో పాటు బదిలీలు చేసిందని, కొన్నిచోట్ల టీచర్లు బదిలీపై వెళుతుంటే విద్యార్థులు సొంత కుటుంబసభ్యుడిలా స్పందించారు. వాళ్లకు అడ్డుపడి కన్నీళ్లు పెట్టుకున్న సంఘటనలు మీడియాలో చూసినట్లు సీఎం చెప్పారు. జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితీరు ఉండాలని అభిప్రాయ పడ్డారు. అక్కడి ప్రజలు కలెక్టర్‌ను బదిలీ చేయకుండా అడ్డుకునేంత అనుబంధాన్ని సంపాదించుకోవాలని ఉదాహరణగా చెప్పారు.

**తెలంగాణ సంస్కృతిలో ఐఏఎస్‌లు భాగం కావాలి..**

వివిధ రాష్ట్రాల నుంచి వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారులు తెలంగాణలో పని చేస్తున్నారని, విధి నిర్వహణలో భాగంగా ఇక్కడి భాష నేర్చుకుంటే సరిపోదని, భాషతో పాటు తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కలెక్టర్లకు సూచించారు. తెలంగాణను తమ సొంత రాష్ట్రంగా భావించి పని చేయాలని, ఇక్కడి ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా ఐఏఎస్‌లు పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని.. కేవలం



ఏసీ గదులకే పరిమితమైతే ఎలాంటి సంతృప్తి ఉండదని అన్నారు. తాము చేపట్టే ప్రతి పని.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు తెలిసేలా ఉండాలని సీఎం రేవంత్ వివరించారు.

**క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే..**

జిల్లా కలెక్టర్లు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రుల ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి పేద విద్యార్థిపై ప్రభుత్వం ప్రతి నెలా రూ.85వేలు ఖర్చు పెడుతుందని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంతో పాటు పిల్లల భవిష్యత్తును నిర్దేశించే విద్యా వ్యవస్థను సమర్థంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. అందుకే ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజలతో మాట్లాడాలని, అక్కడికక్కడ పరిష్కారమయ్యే చిన్న చిన్న పనులను వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్ కలెక్టర్లకు సూచించారు.

**ప్రజలకు విశ్వాసం కల్పించాలి..**

'గతంలో పది పెద్ద జిల్లాలుండేవి. అప్పుడు పది మంది కలెక్టర్లే ఈ రాష్ట్రాన్ని అద్భుతంగా నడిపించారు. అప్పటితే పోలిస్తే ఇప్పుడు జిల్లాల పరిధి, జనాభా తగ్గిపోయింది. అప్పటితో పోలిస్తే కలెక్టర్ల అధికారాలు, బాధ్యతల్లో తేడా ఏమీ లేదు. అప్పుడు పది మంది చేసిన పనిని ఇప్పుడు 33 మంది కలెక్టర్లు కలిసికట్టుగా ఎందుకు చేయలేరు..? ఎవరికివారుగా మీ ఆలోచనలు, మీ పనితీరును సమర్థతను చాటుకోవాలి. ఇది ప్రజా ప్రభుత్వం. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో ప్రజలకు విశ్వాసం కల్పించే బాధ్యత మీదే...' అని సీఎం కలెక్టర్లకు మార్గదర్శనం చేశారు.

**ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేయాలి**

కలెక్టరేట్లలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో సమస్యలు పరిష్కారమైతే, హైదరాబాద్‌లో ప్రజాభవన్‌కు వచ్చే అర్జీల సంఖ్య తగ్గిపోతుందని, అదే మీ పనితీరుకు అద్దం పడుతుందని సీఎం అన్నారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనేది ప్రభుత్వ ధ్యేయమని సీఎం రేవంత్ పునరుద్ఘాటించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హులెవరికైనా ఈ పథకం వర్తించకపోతే.. తమ ఆధార్, రేషన్ కార్డు, లేదా గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ సర్వీసు నెంబర్లు సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు పని చేసేలా చూడాలని, అవసరమైతే ప్రజావాణి జరిగే రోజున కలెక్టరేట్లలోనూ సేవాకేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటివరకు గృహజ్యోతికి 5.89 లక్షల మంది, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి 3.32 లక్షల మంది సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వివరించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి మార్చి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇప్పటికే ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించిందని, కొత్తగా 1,15,308 దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వివరించారు. ధరణిలో దరఖాస్తులను తిరస్కరిస్తే అధికారులు తిరస్కరణకు కారణాన్నికూడా తప్పకుండా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు 15లోగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని గడువు నిర్ణయించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది సభ్యులున్నారని, కోటి మందిని సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీరిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం ప్రకటించారు. అయిదేండ్లలో రూ. లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు, చేపట్టే వ్యాపారాలకు తమ వినూత్న ఆలోచనలు కూడా జోడించాలని కలెక్టర్లకు సూచించారు. ఆర్టీసీలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులు కూడా మహిళా సంఘాలకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెర్వులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీఎం కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అవసరమైతే జియో ట్యాగింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేసి.. ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని ఆదేశించారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సేవలందించే ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని, అధ్యయనం చేసి అందుకు సంబందించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. రూరల్ ఏరియాలో పనిచేసే డాక్టర్లకు పారితోషికం అందించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్ కు ఒక సీరియల్ నెంబర్ ఉండాలని, గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రుల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం చెప్పారు. స్థానికంగా స్వచ్ఛంద సంస్థల సహకారం, పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధులు తీసుకోవాలని, వ్యాపార వాణిజ్యవేత్తల భాగస్వామ్యం తీసుకొని వాటి నిర్వహణ మెరుగుపరిచే విధానాన్ని అవలంబించాలని సూచించారు. అనుభవజ్ఞులైన స్పెషాలిటీ డాక్టర్లను ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతల నుంచి తప్పించి వైద్య సేవలకు వినియోగించుకోవాలని, మిగతా డాక్టర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు.

## మోదీ, రేవంత్ ఇద్దరూ ఒకటే

-మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చేస్తోందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ తీసుకుంటే మర్డర్ ఆఫ్ డెమోక్రసీ అంటున్నారని... ఇక్కడ మీరు చేస్తున్నది ఏమిటని అడిగితే సమాధానం లేదని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారకపోతే వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. విజిలెన్స్ దాడులతో బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడే భాయ్, చోటే భాయ్ లకు తేడా లేదని... ఢిల్లీలో బడే భాయ్ మోదీ రాజ్యాంగ సంస్థలను వాడుకుంటున్నట్టే... ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకుంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని అన్నారు.

పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తమకు సానుభూతి ఉందని... ఎందుకంటే రాజకీయంగా వారికి వారే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. వారిని ఎవరూ కాపాడలేరని... ప్రజలు వారిని శిక్షించడం ఖాయమని అన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు... ఆత్మహత్యలే ఉంటాయనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. ఒక ఇద్దరు ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల్లో ఉన్న డీఎస్పీలు ఫోన్ చేసి పార్టీ మారండి.. లేదంటే ప్రాణగండం ఉందని బెదిరించారు. ఇంకా కొందరిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. బీజేపీని వాషింగ్ మిషన్ పార్టీగా విమర్శించిన కాంగ్రెస్ అదే పనిని తెలంగాణలో చేస్తోంది. వేరే రాష్ట్రాల్లో బీజేపీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకుంటే మర్డర్ ఆఫ్ డెమోక్రసీ అంటున్నారు. కానీ మీరు చేస్తున్నది ఏంటని అడిగితే సమాధానం లేదు. కానీ సేమ్ అదే పని తెలంగాణలలో చేస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారకపోతే వారి సొంత ఆస్తులను ధ్వసం చేస్తున్నారు. విజిలెన్స్ దాడులతో బెదిరిస్తున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. బడే భాయ్ %–% చోటే భాయ్‌కి తేడా ఏం లేదు. ఢిల్లీలో బడే భాయ్ నరేంద్ర మోడీ రాజ్యాంగబద్ధ సంస్థలను ఉపయోగించుకున్నట్లుగానే%ొ% ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ విభాగాలను ఉపయోగించుకుని మా ఎమ్మెల్యేలను బెదిరింపులకు గురి చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద మాకు సానుభూతి ఉంది. ఎందుకంటే వారికి వారే ఆత్మహత్య చేసుకున్నారు. వారిని ఎవరూ కాపాడలేరు. ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి ఇదే ఉదాహరణ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీజేపీతో బంధం... గులాబీ అడుగులు

**హైదరాబాద్ :** 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీతో తెగదెంపులు చేసుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు. ఐదేళ ప్రతిపక్షానికి పరిమితమయ్యారు. ఐదేళ్ల క్రితం జరిగిన పరాభవాన్ని గుర్తు చేసుకున్న చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే గెలవలేమని గ్రహించారు. దీంతో బీజేతో దోస్తీకి ఏడాదిపాటు ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా పోటీ చేసి భారీ మెజారిటీతో ఏపీలో అధికారంలోకి వచ్చారు. వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. ఇక ఇదేసమయంలో టీడీపీ ఒంటరిగా 16 ఎంపీ సీటుల గెలిచింది. బీజేపీ 3, జనసేన 2 ఎంపీస్థానాల్లో గెలిచాయి. ఇక కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఈసారి 246 సీట్లకే పరిమితమైంది. 2019 ఎన్నికల్లో 303 సీట్లు గెలిచిన కమలం.. ఇప్పుడు మిత్రపక్షాల మద్దతు లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఎన్డీఏలో బీజేపీ తర్వాత ఎక్కువ సీట్లు సాధించిన టీడీపీ కీలకంగా మారింది. దీంతో బీజేపీ తన మిత్రపక్షాలు అయిన టీడీపీ, జేడీయూ మద్దతుతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.రాజకీయాల్లో చక్రం తిప్పడంలో చంద్రబాబు దిట్ట. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలోనూ ఆయన జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ కేంద్రంలో కీలకంగా మారారు. దీంతో మరోమారు బాబు తనదైన పాలిట్రిక్స్ మొదలు పెట్టారు. ఒకవైపు కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో కీలకంగా ఉంటూనే.. పొరుగు రాష్ట్రం తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్‌తో తెరచాటు రాజకీయం మొదలు పెట్టారు. తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తెవడంతోపాటు తెలంగాణలో ఉంటున్న ఆంధ్రుల ప్రయోజనాలు, ఆస్తుల పరిరక్షణ కోసం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అధికారం చేపట్టిన పక్షం రోజుల్లోనే 'కలుసుకుందాం' అని తన శిష్యుడు రేవంత్‌రెడ్డికి స్వయంగా లేఖరాశారు. విభజన హామీలపై చర్చల పేరుతో తెలంగాణలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో అడుగు పెట్టారు. ఇక ఆయన రాక సందర్భంగా టీడీపీ నేతుల కూడా యాక్టివ్ అయ్యారు. చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు సూచన మేరకే ఇదంతా జరిగినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి సుమారు 45 నిమిషాలు భేటీ అయ్యారు. ఆ మరుసటి రోజు చంద్రబాబు తెలంగాణ టీడీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, అరికెలపూడి గాంధీ చంద్రబాబును కలిశారు.ఇప్పటికే తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసింది. ఇప్పుడు ఏపీలో అధికారం చేపట్టిన టీడీపీ కూడా బీఆర్ఎస్‌నే టార్గెట్ చేసింది. ఈ క్రమంలోనే టీడీపీ మాజీ నేతలు, బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యేలు చంద్రబాబును కలవడం ఇందులో భాగమే అని తెలుస్తోంది. తెలంగాణలో తన శిష్యుడికి మద్దతుగా ఉంటూనే విపక్ష బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి వ్యూహాలు రచిస్తున్నారు. చంద్రబాబు నాయుడును కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, అరికెలపూడి గాంధీకి కాంగ్రెస్‌లో చేరాలని సూచించినట్లు సమాచారం. ఈమేరకు ప్రకాశ్‌గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అరికెలపూడి గాంధీ కూడా నేడో రేపో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.ఇదిలా ఉంటే.. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని టీడీపీ అధినేత భావిస్తున్నారు. ఈమేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. క్యాడర్‌కు కూడా దిశానిర్దేశం చేశారు. తన శిష్యుడి సహకారంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీల్లో సర్పంచ్ పదవులతోపాటు, మండల పరిషత్‌లను కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు. కుదిరితే ఒకటి రెండు జిల్లా పరిషత్లపైనా టీడీపీ జెండా ఎగురవేయాలని చూస్తున్నారు. దీంతో తెలంగాణలో టీడీపీ బలంగా ఉందన్న సంకేతం ఇవ్వాలని భావిస్తున్నారు. తద్వారా బీఆర్ఎస్ లేకుండా చేయాలని చూస్తున్నారు.

## ఆ రైతులకు మంత్రి తుమ్మల గుడ్‌న్యూస్...

## వారి ఖాతాల్లో నగదు జమ

**ఈ నెల 18న రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తామన్న మంత్రి**

**30 లక్షల మంది రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమని వెల్లడి**

గోల్డ్ లోన్ తీసుకున్న రైతులకు పాస్ బుక్ ఉంటే రుణమాఫీ చేస్తామన్న మంత్రి

తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతులకు శుభవార్త చెప్పారు. ఎల్లుండి రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులను జమ చేస్తామని తెలిపారు. ఈ నెల 18న రూ.1 లక్ష వరకు ఉన్న వారికి రుణమాఫీ చేస్తామన్నారు. రైతుల ఖాతాల్లో ఈ నెల 18న రూ.6 వేల కోట్లకు పైగా జమ చేస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా 30 లక్షల మంది రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉన్నట్లే పాత పద్ధతిలో రుణమాఫీ చేయబోతున్నామన్నారు. గతం కంటే భిన్నంగా రుణమాఫీ చేయబోవడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పుడు రైతు వడ్డీలకే అది సరిపోయిందని విమర్శించారు. కుటుంబ నిర్ధారణ చేయాలంటే రేషన్ కార్డు డేటా అవసరమన్నారు. 60 లక్షల మంది ఖాతాదారుల్లో 6 లక్షల మందికి రేషన్ కార్డులు లేవని, రేషన్ కార్డులు లేని కుటుంబాల దగ్గరకు అధికారులు వెళ్లి నిర్ధారణ చేస్తారన్నారు. 39 లక్షల కుటుంబాలు ఇప్పటి వరకు పంట రుణాలను తీసుకున్నట్లు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం పెట్టి క్రాఫ్ లోన్లు తీసుకున్న రైతులకు పాస్ బుక్ ఉంటే రుణమాఫీ చేస్తామన్నారు.

## రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాలి

-మొదటిపేజీ తరువాయి



ప్రజలు సంతృప్తి చెందుతారన్నారు. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని డీజీపీ ఆదేశించారు. పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీ చేయాలని చెప్పారు. తాను సైతం త్వరలోనే జిల్లాల వారీగా తనిఖీల చేపడుతానని తెలిపారు. తనతోపాటు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కూడా వివిధ జిల్లాల్లో తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. హిస్టరీ షీట్‌ల సమీక్షించాలని, ఆయుధాల లైసెన్స్‌ల జారీపై జాగ్రత్త వహించాలని, శాంతి భద్రతలు మెరుగైన నిర్వాహణ, ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. 'నేను సైతం' కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించడంతో పాటు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సీఎం దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అవసరమైతే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రతిపాదించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్, హైదరాబాద్ సీపీ కే శ్రీనివాస్ రెడ్డి, అదనపు డీజీపీలు శిఖా గోయెల్, అభిలాష బిష్త్, వీవీ శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్, స్టీఫెన్ రవీంద్ర కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అటవీ సంపద పెంచడంపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి



వన మహోత్సవంలో ఉపయోగకరమైన మొక్కలు మాత్రమే నాటాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వికారాబాద్ అడవుల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని, ఇందుకు సంబంధించి పూర్తి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. పోడు భూముల్లో పండ్ల తోటలు పెంచుకునేందుకు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అటవీ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**మౌంట్ క్యాంగ్‌పై సీఎం రేవంత్ ఫొటోలు**

మహబూబాబాద్ జిల్లాలో మారుమూలన ఉన్న ఉల్లేపల్లి భూక్యా తండాకు చెందిన గిరిజన యువకుడు, మౌంటేనీర్ భూక్యా యశ్వంత్ 6,250 మీటర్ల ఎత్తయిన మౌంట్ క్యాంగ్ యాట్సీ-2 అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్నిశిఖరంపై నిలబెట్టారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోలను ప్రదర్శించారు. ఈ విషయంపై యశ్వంత్ సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. పర్వత అదిరోహణలో ఇప్పటికే ఎన్నో రికార్డులు సాధించిన యశ్వంత్ ఇప్పుడు హిమాలయాల్లో లడఖ్ ప్రాంతంలో ఉన్న 6250 ఎత్తయిన శిఖరాన్ని అధిరోహించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇప్పటికే దక్షిణాఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, యూరప్‌లోని మౌంట్ ఎలబ్రస్, ఆస్ట్రేలియాలోని మౌంట్ కొస్కొస్కో, హిమాచల్‌లోని మౌంట్ యూనమ్, మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి దూసుకెళ్తున్న యశ్వంత్ ఈసారి మరింత ఎత్తయిన శిఖరాన్ని లక్ష్యంగా ఎంచుకున్నాడు. గత నెలలోనే యశ్వంత్ ఆసక్తిని, ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. మౌంట్ క్యాంగ్‌ను విజయవంతంగా అధిరోహించిన యశ్వంత్ అక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగరేయటంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను ప్రదర్శించి తన కృతజ్ఞతను చాటుకున్నారు. తన ఆనందం, విజయంలో సీఎం రేవంత్ అందించిన సహకారం మరిచిపోలేనిదని గుర్తు చేసుకున్నాడు. సీఎం రేవంత్ నాయకత్వ పటిమ, దూరదృష్టి, కృషి, ప్రజల పట్ల చూపించే శ్రద్ధ ఎంతో స్ఫూర్తిని అందించాయని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకం, ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రోత్సాహం ఈ విజయానికి దోహదపడిందని యశ్వంత్ లేఖలో పేర్కొన్నారు.

## ఏటీసీలుగా ఐటీఐలు

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యంతో దాదాపు రూ.2,700 కోట్ల ఖర్చుతో నైపుణ్య శిక్షణ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పలు కోర్సులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మానవ వనరులు, తదితర సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం 'టాటా టెక్నాలజీస్'తో ఇటీవల ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ ప్రకారం కేంద్రాల ఆధునికీకరణ పనులు మొదలుపెట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మల్లేపల్లి ఐటీఐలో శంకుస్థాపన చేసిన ఏటీసీ కేంద్రం మూడు నెలల్లోనే అందుబాటులోకి వచ్చేలా వేగంగా పనులు జరుగుతున్నాయి.


**ఉపాధికి గ్యారంటీ...**

టాటా టెక్నాలజీస్ ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఐటీఐలను 'ఏటీసీ'లుగా తీర్చిదిద్దుతోంది. అక్కడి ప్రభుత్వాల సహకారంతో దిగ్విజయంగా కొనసాగిస్తోంది. టాటా సంస్థ 'పరిశ్రమ 4.0' పేరుతో దీర్ఘకాల, స్వల్ప వ్యవధి కోర్సులతోపాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల కోసం బ్రిడ్జి కోర్సులనూ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో ప్రొడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఐవోటీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ప్రొడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్, ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, మోడ్రన్ ఆటోమేటివ్ మెయింటెనెన్స్, ప్రొటోటైపింగ్ ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఆర్క్ వెల్డింగ్, ఏఐ ఆధారిత వర్చువల్ వెల్డింగ్-పెయింటింగ్ తదితర కోర్సులు ఉన్నాయి. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్(ఔఅు) గుర్తింపు ఉన్న ఆయా కోర్సులను పూర్తిచేసే వారికి ప్రముఖ కంపెనీల్లో ఉపాధికి ఢోకా ఉండదని సర్కారు భావిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే 'ఆధునిక నైపుణ్య కేంద్రాల్లో' కొత్త కోర్సుల బోధనకు సంబంధించి ఒక్కో కేంద్రానికి అదనంగా దాదాపు 12 నుంచి 15 వరకు ఫ్యాకల్టీలు అవసరం ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలలో బోధకుల పోస్టుల్లో దాదాపు సగం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొత్త కోర్సుల బోధనకు సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించుకోవాలని ఉపాధి కల్పన శాఖ భావిస్తోంది. అందుకు అనుగుణమైన విద్యార్హతలు కలిగిన వారిని ఎంపికచేసే బాధ్యతను టాటా సంస్థకే అప్పగించే అవకాశం ఉంది.

# డ్వాక్రా సంఘాల సొమ్ము స్వాహా చేసిన సిపిస్సీ నిర్వకురాలు

## - 40 డ్వాక్రా గ్రూపు సంఘాల సొమ్ము స్వాహా






**వాస్తవ నేస్తం,కోటగిరి:** కోటగిరి మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో సిపిస్సీ నిర్వాకురాలు సంధ్య డ్వాక్రా సంఘాల సొమ్మును స్వాహా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది.ఓ బ్యాంకు సంబందించిన సియస్సి నిర్వకురాలు గ్రామంలోని ఖాతా దారులకి అవసర మయ్యే డబ్బులను వారి ఖాతలోనుండి తీసి ఈయ్యడం అలాగే వారి ఖాతలో జమా చేయడం వంటి లావాదేవీలు చేస్తుండేది.వారిని నమ్మి డ్వాక్రా సంఘాల మహిళలు వారు తిసుకున్న రుణాలకు సంబంధించిన కిస్తును,అలాగే పొదుపును సిఎస్సి నిర్వకుల నుండే జమా చేసేవారు. ఈ విదంగా సుమారుగా మొత్తం 40 సంఘాల వారి నుండి డబ్బులను వారి వారి సంఘాల ఖాతలో కాకుండా వారి బంధువుల ఖాతలోకి మళ్ళించడం.ఈ ఘటన చాలా కాల వ్యవది నుండి 45 నుండి 50 లక్షల స్వాహా చేసినట్టు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న ఐకేపీ అధికారులు గ్రామంలోని విచారణ చెప్పటినట్లు గ్రామస్తులు తెలిపారు.

# సింగిల్ డిజిట్‌కే బిఆర్‌ఎస్ పరిమతం కనున్నదా?

**హైదరాబాద్ :** నేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లలోనాటి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల ఎల్ పీలను విలీనం చేసుకున్న విధంగానే.. ఇప్పుడు బీఆర్ఎస్ వంతు వచ్చింది. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకోలేక.. అధికార పార్టీని ఏమీ చేయలేక... తాను తీసుకున్న గోతిలో తానే పడినట్లుగా గులాబీ పరిస్థితి మారింది. ఎంఎల్ఎల జంపింగ్ లతో గులాబీ పార్టీ త్వరలోనే సింగిల్ డిజిట్ కు పరిమిత పరిమితమయ్యే అవకాశముందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. దీంతో గులాబీ పార్టీ ప్రతిపక్ష స్థానాన్ని కోల్పోయి ప్రమాదం కళ్ల కు కట్టినట్లుగా కనిపిస్తోంది. ఇదే జరిగితే కేసీఆర్ భారీ మూల్యం చెల్లించుకున్నట్లే అవుతుందన్న వాదన రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో అసలు ప్రతిపక్షం అంటూ లేకుంటా చేయాలన్న కేసీఆర్ ఆలోచనే..... ప్రస్తుతం గులాబీ పార్టీకి శాపంగా మారిందని తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వడ్డీతో సహ చెల్లించాలన్న కృత నిశ్చయంతో ఉంది. ఇందులోభాగంగానే గులాబీ పార్టీ కి చెందిన శాసనసభ, శాసనమండలి సభ్యులు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ లో చేర్చు కుంటున్నారు. ఇప్పటికే పది మంది. శాసనసభ్యులను, ఆరుగురు ఎంఎల్ సీలను అధికార పార్టీ చేర్చుకుంది. మిగిలిన వారు కూడా అదే దారిలో ఉన్నారు. త్వరలోనే వారంతా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయినప్పటికీ గులాబీ బాస్ కేసీఆర్ వారిని కాపాడుకోలేక ...... చేజారిపోతున్నా వారిని నిలువరించలేని నిస్సహాయ స్థితికి చేరుకున్నారని తెలుస్తోంది




**బీజేపీ.. ప్రతిపక్ష హోదాలోకి రాబోతుందనే చర్చ ...**

అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ నెలాఖరు నాటికి వీఆర్ఎస్ లెక్కలు పూర్తిగా తారుమారు కానున్నాయని తెలుస్తోంది. రాష్ట్రంలో అతి పెద్ద ఉద్యమపార్టీగా ఆవిర్భవించిన గులాబీ పార్టీ ఇక మూడో స్థానానికి పడిపోతుందనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఇకచరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కారు పార్టీ.. గతలోక్సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని చవిచూసినప్పటికీ 39 సీట్లను గెలుచుకున్న గులాబీ పార్టీ కేవలం మూడు నెలల వ్యవధిలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పరిస్థితి పూర్తిగా దిగజారింది. కారు పార్టీకి ఒక్క సీటు కూడా రాకపోగా.... సుమారు పది నియోజకవర్గంలో ఆ పార్టీ డిపాజిట్లను సైతం కోల్పోయింది. ఇక పదిహేను లోక్ సభ సెగ్మెంట్లలో గులాబీ పార్టీ అభ్యర్థులు మూడవ స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ పరిణామంలతో పార్టీ భవిష్యత్తుపై నేతల్లో ఆందోళన నెలకొంది. ఇందులో భాగంగానే గులాబీ నేతలంతా ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. అయినప్పటికీ కేసీఆర్ కాపాడుకోలేకపోతున్నారు. పార్టీని వీడనున్నారని ప్రచారం సాగుతున్న నేతలను పిలుపించుకుని కేసీఆర్ చర్చలు జరుపుతున్నప్పటికీ...ఆ మార్నాడే సదరు నేతలు పార్టీని వీడుతున్నారు. ఈ ఘటనలు చూసి కేసీఆర్ అసహనంతో రగిలిపోతున్నారు. అంతర్గతంగా కుమిలిపోతున్నారు. అయినప్పటికీ ఆయనఫామ్ హౌస్ దాటలేక పోతున్నారంటూ ఆయనపై సొంతపార్టీ నేతలే తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పతనం గురించి కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్నా.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అండ్ కో నోరు విప్పిన పాపాన పోలేదు. ఓటమి తర్వాత కుంగిపోయి.. కుమిలిపోతున్నారే తప్ప.. నేతలను కాపాడుకునే ప్రయత్నాలు చేయటం లేదనే టాక్ నడుస్తోంది. కాంగ్రెస్ కంటే కేవలం 1.8 శాతం ఓట్లు మాత్రమే తక్కువగా వచ్చాయని.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు అనేక సార్లు కామెంట్ చేశారు. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని చెప్పుకుంటూ వచ్చారు. అదే సమయంలో రేవంత్ సర్కార్ పై కేటీఆర్, హరీశ్ రావులు విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ కేసీఆర్ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఇది కూడా గులాబీ నేతలకు అంతగా రుచించడం లేదు. దీని కారణంగా పార్టీ మారాలని భావిస్తున్న గులాబీ నేతలకు వారినిమరింత స్వేచ్ఛ వచ్చిందనే వాదనలూ ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రహించి వారితో రహస్య మంతనాలతో పాటు బుజ్జగింపులు చేస్తున్నా.. పార్టీలో కొనసాగేందుకు నేతలు ఆసక్తి చూపటం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఫలితంగా కడియం శ్రీహరితో మొదలైన వలసలు.. తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, కాలె యాదయ్య, తాజాగాగూడెం మహిపాల్ రెడ్డి చేరిక దాకా చేరింది. మరికొందరు నేతలు కూడా హస్తం గూటికి చేరతారనే ప్రచారం సాగుతోంది. దీంతో ఈ నెల చివరి వారంలో ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల నాటికి బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్లో విలీనం దిశగా పరిణామాలు మారుతున్నాయి. ఇటీవల జరుగుతున్న ఘటనలే దీనికి నిదర్శంగాకనిపిస్తోంది.

**ప్రతిపక్ష హె?దాపై బీజేపీ కన్ను..**

రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా పై బీజేపీ కన్నువేసినట్లుగా తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా బీజేపీ కనీసంగా 12సీట్లతో ప్రధానప్రతిపక్షంగా గుర్తింపు పొందనున్నదనే మాటలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బీజేపీకి ఎనిమిది మంది శాసనసభ్యులున్నారు. బీజేపీతో టచ్ లో ఉన్న వారు చేరితే ప్రధాన పక్ష హె?దాను ఆ పార్టీ సునాయాసంగా చేజిక్కించుకునే అవకాశం ఉంది. కానీ ఇప్పటివరకూ ఒక్క ఎమ్మెల్యే కూడా బీజేపీ కార్యాలయం ఎక్కిన సందర్భాలు లేవు. నలుగురు ఐదుగురు గులాబీ ఎమ్మెల్యేలు తమతో టచ్లో ఉన్నారని ఏలేటి మహేశ్వర్రెడ్డి చెబుతున్నారు. ఒక అడుగు ముందుకు వేసిన కేంద్రమంత్రి బండి సంజయ్.. ఏకంగా 26 మంది తమతో టచ్లో ఉన్నారని చెప్పుకొస్తున్నారు. ఇలా ఎవరికి వారే నేతలంతా మాతో టచ్లో ఉన్నారని లెక్కలు మాత్రం చెబుతున్నారు. కానీ.. చేరే వాళ్లు ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు పార్టీలో చేర్చుకోడానికి వ్యతిరేకం కాదంటున్నారు కమలం పార్టీ నేతలు.. ఎవరైనా బీజేపీలోకి రావాలంటే తమ పదవికి రాజీనామా చేయాలని కండీషన్ పెట్టేశారు. అయినా ఐదారుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు ఇప్పటికే ఢిల్లీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్టుగా ప్రచారం సాగుతోంది. ఎవరైతే విచారణ సంస్థల్లో చిక్కుకున్న గులాబీ ఎమ్మెల్యేలు బీజేపీ వైపు చూస్తున్నారని సమాచారం, ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్లో చేరేందుకే ఎక్కువ అవకాశం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. తమ నియోజకవర్గాల్లో ఈక్వేషన్స్ కుదరక కొందరు.. ఈడీ, సీబీఐ, ఐటీ విచారణలు ఎదురుకుంటున్న వారంతా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. కనీసం నలుగురైనా బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అప్పుడే ప్రధాన ప్రతిపక్ష హె?దాదక్కడానికి వీలు ఉంటుందని కమలం పార్టీ భావిస్తోంది.

## అగ్ని బాధితులకు అండగా ఉంటాను

## బాధితులకు 10,000 ఆర్థిక సహాయం

**హుజురాబాద్ :** హుజురా బాద్ అంబే ద్కర్ చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో కాలిపోయిన చిరు వ్యాపారులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. మంగళ వారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, బీఆర్ఎస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించారు. బాధితులు అధైర్య పడవద్దని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఆదుకుంటా మన్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆస్తి విలువను అంచనా వేయాల్సిందిగా అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల దుకాణాలను పునర్నిర్మించడానికి తన వంతుగా వ్యక్తిగతంగా ఒక్కో బాధితునికి రూ.10,000 ఆర్థిక సాయం

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యులు

**- వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కుటుంబానికి సోనూసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచి ఆదుకున్నారు. సిద్దిపేట జిల్లా పల్లంపట్ల గ్రామానికి చెందిన మస్త్యాల రవి (35), అతని భార్యకు ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న యువజన నాయకుడు, సోనూసూద్ చారిటీ సభ్యులు వి.ప్రవీణ్ రెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అయిదు వేల రూపాయల(5,000/-) ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వ్యక్తులను గుర్తుపట్టలేని రవి భార్య త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరారు. పేద కుటుంబాల కష్టాల్లో చారిటీ సభ్యులు అండగా ఉంటారని తెలిపారు. కాగా కష్టకాలంలో తోడుగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యుడు ప్రవీణ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాణ స్వీకారానికి నీలం మధును ఆహ్వానం



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమతులైన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రేపు 17వ తేదిన జరిగే తన ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా నీలం మధు ముదిరాజ్ ను ఆహ్వానించారు. చిట్కుల్ లోని నీలం మధు కార్యాలయంలో ఆయనను కలిసి ఆహ్వానించారు. ఈ సంధర్బంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు లో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా ముదిరాజ్ వర్గాల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న సంధర్బంగా శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకండి ఎల్లప్పుడూ అండగా ఉంటాం



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడద్దని ఎల్లవేళలా అండగా ఉంటామని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్దన్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆయనతోపాటు మరికొంతమంది నాయకులు పార్టీ మారడం పై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరడం బాధాకరమైన విషయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## ఘనంగా శీతల పండుగ వేడుకలు



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండలంలోని బట్టాపూర్ తాండా గిరిజనులు మంగళవారం శీతల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దేవత లైన అమ్మ వార్లకు డప్పు వాయిద్యాల తో యువతులు, తాండా వాసులు గుడల నైవేద్యం ఊరేగింపు గా తీసుకెళ్ళి సమర్పించి, వర్షాలు బాగా కురువలని, పాడి పంటలు బాగుండాలని,పిల్ల పాపలతో సంతోషంగా ఉండేలా దివించలని అమ్మ వార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో తాండా పెద్ద మనిషి భూక్యా తిరుపతి నాయక్, తాండా వాసులు భీమ నాయక్, బాధవత్ శివనాయక్, అంజి నాయక్,భీముడు నాయక్, జగన్ నాయక్, వెంకట్ నాయక్,శ్రిని వాస్ నాయక్ ,రమేష్ నాయక్, శ్రీధర్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

## కమిషనరేట్‌లో యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు

**ఖమ్మం :** డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణపై ఈ బృందాలు నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. ప్రధానంగా ఎన్‌ఫోర్స్‌మెంట్, డీ అడిక్షన్, ప్రి వెన్షన్ పైనా ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేసి సమాచారం వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. మాధకద్రవ్యాల క్రయ విక్రయాల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వాట్సప్ ద్వారా కాని సెల్ ఫోన్ ద్వారా ఫిర్యాదులు, సమాచారం అందజేసేందుకు అందుబాటులో వుండే యాంటీ డ్రగ్ కంట్రోల్ విభాగం 8712659123 సెల్ ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందజేసిన వారి వివరాలకు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com